

***జీవన్‌కు అసలేం అర్థంకాలేదు... "ఏమిటి? అసలేమి జరగనట్లు జనమంతా ఎవరిదారినవారు... ఎవరి పనులలో వాళ్లు తిరుగుతున్నారేంటి? ఆగండి మీరంతా...! మీకు తెలుసా మా అమ్మ చచ్చిపోయింది... మా అమ్మ మాకు ఇక లేదు..." అని గట్టిగా అరవాలని ఉంది... మనిషి మనిషికి చెప్పుకొని పొగిలిపొగిలి ఏడ్వాలనుంది.***

ఏనాడు జలుబు జ్వరం కూడా ఎరుగదు జీవన్ తల్లి వసుమతి. ఏనాడు ఆసుపత్రుల చుట్టూ తిరుగని ఆమె అకస్మాత్తుగా ఆసుపత్రుల పాలైంది... క్యాన్సర్ బాగా ముదిరి చివరి దశలో ఉందని వైద్యులు చెప్పిన రోజు అది శుద్ధ అబద్ధమైతే బాగుండని జీవన్‌తోపాటు తండ్రి

# ఒకనాటి ఉద్యానవనము...!

**- సమ్మెట ఉమాదేవి**

శ్రీపతి, తమ్ముడు జగన్ ఎంతగానో కోరుకున్నారు. ఇద్దరు ముగ్గురు వైద్యులకు చూపించారు. విజయవాడ, హైదరాబాద్ పదే పదే తిప్పారు... రోగ కణాలు రోజురోజుకి రెట్టింపవుతూ ఆమె క్షీణదశకు చేరుకుంటున్నకొద్దీ దుఃఖంతో ఉక్కిరిబిక్కిరి అవుతూనే రకరకాల వైద్య సదుపాయాలు అందిస్తూ అన్ని రకాల సేవలు చేశారు. ఊహు... ప్రపంచంలో ఏ శక్తి ఆమెను కాపాడలేవనే అర్థమైపోయింది. దుఃఖిస్తున్న తండ్రిని, తమ్ముడిని ఎలా ఓదార్చాలో అర్థంకాలేదు జీవన్‌కి.

ఆరోజు ఆసుపత్రిలో వసుమతి మంచంపై కళ్ళు మూసుకుని పడుకుని ఉంది. అంతలో ఎవ్వరో ఓ హృద్రోగిని తీసుకొచ్చారు. రోగిని లోపల వైద్యులు పరీక్షిస్తున్నారు. బయట అతడి దగ్గర బంధువులంతా కళ్లు తుడుచుకుంటూ ఆందోళనగా తలుపువంకే చూస్తున్నారు. లోపల డాక్టర్ అల్ట్రాసౌండ్ ఎక్విప్‌మెంట్ ఏదో పెట్టినట్టున్నారు. వడివడిగా కాసేపు, లబ్ డబ్ అంటూ హృదయ స్పందన ఎంతో అపసవ్యంగా పైకే వినిపిస్తున్నది. బయట నించున్న జీవన్ కూడా ఆతృతగా ఆ శబ్దాన్ని ఆలకించసాగాడు. కాసేపటికి బలహీనపడిన ఆ గుండె శబ్దం అకస్మాత్తుగా ఆగిపోయింది... డాక్టర్ పిడికిళ్ళతో గుండెలపై మోదినా... నోట్లో నోరు పెట్టి ఊది కృత్రిమ శ్వాస అందించడానికి ప్రయత్నించినా... ఆక్సిజన్ పెట్టినా... ఆ గుండె మరి ఆడలేదు... మరో నిమిషంలో డాక్టర్ బయటకు రావడం, విషయం అర్థమై బంధువులంతా పెద్దగా రోధించడం ఒకేసారి జరిగింది.

జీవన్‌కి అంతా అయోమయంగా అనిపించింది. "ఏమిటిది? మరణమంటే ఇదేనా? మరణమంటే మౌనమా... శరీరంలో ఇన్ని అవయవాలు ఉండగా గుండె మూగపోతే అన్ని అవయవాలు నిస్తేజమైపోతాయా? అంతటితో ఆ వ్యక్తి లోకానికి పనికిరాకుండా అయిపోతాడా...?"

"డాక్టర్ శవానికి పోస్టుమార్టమ్ నిర్వహిస్తారా...? అవేమీ అక్కర్లేకుండా అప్పగించలేరా...?" డాక్టర్‌ని ఎవ్వరో ప్రాధేయపూర్వకంగా అడుగుతున్నారు.

అంతవరకు "మా పెద్దనాన్నను చూడండి..." "మా మావయ్యను పరీక్షించండి..." "మా నాన్నగారిని బ్రతికించండి..." అన్నవారు ఇప్పుడు 'శవాన్ని' అప్పగించండి అంటున్నారు. క్షణాల్లో మనిషి శవమైపోయాడు. 'శవాన్ని తీసుకెళ్తామిక' అంటున్నారు. బ్రతికి బాగుంటే లోపలి గదుల్లో ఉంచి సకల సపరిచర్యలు చేసేవారు. ఆస్థులు, పాస్థులు, అనుబంధాలు, ముద్దుమురిపాలు పంచుకునేవారు. జీవం కోల్పోయాక అంటనట్లే వాకిట్లో పడుకోబెడతారు. ఎలాగైనా బ్రతికించండి అంటూ వేడుకున్నవారు ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా దహనమో, ఖననమో చేసేస్తారు.



ఓ విధమైన వైరాగ్యం ఒక వంక, విడలేని పాశం ఒక వంక... చికిత్స ముగిశాక... అమ్మను తీసుకొని ఇల్లు చేరాడు జీవన్... ఏమి చేసి అమ్మ మరణం ఆపలేకపోయాడు... మరికొన్ని నెలలైనా బ్రతికితే బాగుండని జీవన్ ఎంత తాపత్రయ పడ్డా... ఆ గడియ రానే వచ్చింది... నరకంనుంచి యమభటులే వచ్చారో..? స్వర్గం స్వర్గ పాలకులే వచ్చారో... తెలియదు ఎవరూ జీవన్ తల్లిని తమ వెంట తీసుకెళ్ళారో తెలియదు... కాని జీవన్, జగన్‌లు మాత్రం తల్లి లేని వారయ్యారు.

వసుమతి మరణంతో అంతవరకు ఎంతో నిశబ్దంగా ఉన్న ఇల్లు మనుషులతో, రోదనలతో నిండిపోయింది. వసుమతికి బంధుప్రీతి ఎక్కువ... ఎక్కడ ఏ చిన్న సందర్భం వచ్చినా... వెళ్ళకపోతే బాగుండదు అంటూనో... వెళ్ళక తప్పుతుందా... అంటూనో... అన్ని సందర్భాలకు అందరిళ్ళకు హాజరయ్యేది... కాను రాను రాను ఆర్థిక పరిస్థితుల దృష్ట్యానైతేనేమి... భర్త అనారోగ్యం వల్లనైతేనేమి... కొన్నేళ్ళుగా ఎక్కడికీ వెళ్ళడం మానుకుంది.

జీవన్... వసుమతి చివరి దశలో ఆమె మనస్సును అర్థంచేసుకొని బంధువులందరికీ ఆమె ఆరోగ్య పరిస్థితి తెలియజేశాడు. చాలామంది వచ్చి చూసి వెళ్ళారు. రాని వాళ్ళను తప్పుపట్టలేదు... ఎవ్వరి పరిస్థితులు వారివి... కాని వసుమతి కాస్త బాగుండగా ఆమె చూడాలని తపించిన వారు... ఆమె బ్రతికుండగా రాలేదు కాని... పుణ్యస్త్రీ చావుకు ఏడు కోసులైనా నడిచిరావాంటూ బంధువర్గమంతా కదిలివచ్చారు.

ఒక వంక వసుమతి మరణం... శ్రీపతికి, జీవన్‌కు, జగన్‌కు తీరని దుఃఖాన్ని కలిగిస్తుంటే మరొకవంక ఆ పుణ్యస్త్రీ చావు వేడుకలా జరిగింది. పెద్దకర్మనాడు చేటల పంపకాల సమయాన అవి అందుకోవడం పుణ్యమంటూ... అదృష్టమంటూ... ఎందరెందరో తరలివచ్చారు. అమ్మచావుకు ఇంత విశిష్టత ఉందా...? అనుకున్న జీవన్‌కు అంత దుఃఖంలోనూ ఆశ్చర్యం కలిగింది.

నాలుగు నెలల క్రితం జీవన్ పిన్ని కూతురు స్రవంతి భర్త యాక్సిడెంట్‌లో చనిపోతే బంధువులంతా ఎంత ఘోరంగా ప్రవర్తించారో గుర్తుకొచ్చింది. ఆ పది రోజులు ఆమెను పలకరించడానికి అమవాస్య పూట

అమంగళమంటూ, శుక్రవారం, మంగళవారాలు పలుకరించరాదంటూ ఆమె దగ్గరకు వెళ్ళడానికి ఎన్నో వంకలు చెప్పిన బంధువులు గుర్తుకొచ్చారు. ఇక పదవ రోజున ఆమెను ఏటి ఒడ్డుకు తీసుకెళ్ళి చేసిన ఘాతుకాల గురించి చెప్పి జీవన్ భార్య లక్ష్మి ఎంతగానో ఏడ్చింది.

పుట్టుక ఒక రకమే... కాని చావులు, చావుకు ముడిపెట్టిన కర్మలు ఇన్ని రకాలుగా ఉంటాయా..? పెళ్ళైనవారికి ఓ రకం చావు, పెళ్ళి కానివారికి ఓ రకం చావు భర్త బ్రతికుండగా చనిపోయిన భార్యకు ఓ రకం చావు. భర్త చనిపోయిన భార్యకు బ్రతికుండగానే చావులాంటి జీవనం... అనాధలైతే ఓ రకం... భాగ్యవంతులైతే ఓ రకం చావు.

ఎవరికైనా చావంటే ప్రాణంపోవడమే, ఊపిరి ఆగిపోవడం, జీవం లేకపోవడమే, శరీరం నిర్జీవంగా మారిపోవడమే అయినా వారికి నిర్వహించే కర్మకాండలు ఇన్ని రకాలా...? మళ్ళీ ఇవి కులానికి కులానికి, మతానికి మతానికి మారిపోతుంటాయి కూడాను. మాతృవియోగంతో జీవన్‌కు మరణ విజ్ఞానం కలుగుతున్నది.

ఇంత దుఃఖంలోనూ జీవన్‌కు తృప్తి కలిగించిన మరో విషయం ఏమిటంటే వసుమతి సొంత ఇంట్లో చనిపోవడం... అమ్మకు అసలు కోరికలుంటాయా...? అని అనుమానపడిన జగన్‌కు అకస్మాత్తుగా ఓరోజు ఏమైనాసరే ఓ రెండు గదుల ఇల్లైనా మనకంటూ ఒక సొంత ఇల్లు ఉండాలని తల్లి పెద్దగా గొడవ పెట్టడం గుర్తుకు వచ్చింది... అది మామూలు గొడవ కాదు... దానికి పెద్ద కారణమేముంది.

గతంలో సీరియస్‌గా ఉన్న జీవన్ నానమ్మను హాస్పటల్ నుండి ఇంటికి తీసుకురావడానికి... ఇంటివాళ్ళు పెట్టిన గొడవ బాగా గుర్తుంది. జీవన్ పెద్ద నాన్న బొంబాయిలో ఉంటాడు. అతని చిన్నాన్న హైదరాబాద్‌లో ఉంటారు. చివరి క్షణాల్లో ఉన్న జీవన్ నాన్నమ్మను ఇంటికి తీసుకెళ్ళిపొమ్మని వైద్యులు చెప్పాక... ఎంత కాలమని ఆసుపత్రిలో ఉంచుతారు... చిత్రంగా ఇక రోజులే అన్న ఆవిడ మూడు నెలలు బ్రతికింది. ఈ మూడు నెలలు ఇంటివాళ్లతో ఎన్ని గొడవలు అయినాయో... అందునా అతని నాన్నమ్మ మామూలు చావు చావలేదు... ఏదో అశుభ ఘడియలో పోయిందన్నారు సిద్ధాంతులు... ఇల్లు పాడు పెట్టాలన్నారు... గొడవలు గొడవలు తారాస్థాయికి చేరుకున్నాయి... ఇవన్నీ గుర్తుకు వచ్చి వసుమతి భర్తతో సొంతగూటికోసం పోరు పెట్టింది. మొత్తానికి తండ్రి ఇద్దరు కొడుకులు కలిసి చిన్నపాటి ఇల్లు కట్టారు. ఆమె అర్ధాంతరంగా పోయినా... ప్రశాంత వాతావరణంలో తన సొంత ఇంటిలో చనిపోయింది. కానీ జీవన్ ఇంకా తల్లిపోయిన దుఃఖం తీరి స్వాంతన పడటంలేదు. తండ్రి శ్రీపతి కోలుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు... తమ్ముడు జగన్ మనస్సులో ఏముందో తెలియదు కానీ... పైకి గంభీరంగా తిరుగుతున్నాడు...

అమ్మంటే ఇంటికి రాగానే... ఓ చల్లని పలకరింపు...



ఇంత దుఃఖంలోనూ జీవన్‌కు తృప్తి కలిగించిన మరో విషయం ఏమిటంటే వసుమతి సొంత ఇంట్లో చనిపోవడం... అమ్మకు అసలు కోరికలుంటాయా...? అని అనుమానపడిన జగన్‌కు అకస్మాత్తుగా ఓరోజు ఏమైనాసరే ఓ రెండు గదుల ఇల్లైనా మనకంటూ ఒక సొంత ఇల్లు ఉండాలని తల్లి పెద్దగా గొడవ పెట్టడం గుర్తుకు వచ్చింది...

అమ్మంటే... సమస్య ఏదైనా వస్తే..? ఓ సమర్ధవంతమైన సలహా... దిగులుపడితే... వెర్రినాయినా అంటూ వాత్సల్యపు ఓదార్పు... దుఃఖపడితే నేనున్నానంటూ కొండంత ఆదరింపు... ఇవన్నీ దూరమై, అమ్మ గతమై, పూజ గదిలో పటమై, చెక్కిలిపై బిందువై... గుండెలో జ్ఞాపకాల సింధువైంది... ఎలా ఈ దుఃఖాన్ని భరించడం. ఆమె మరణాన్ని ముందే ఊహించిన వసుమతి భర్త శ్రీపతి మాత్రం తట్టుకోవటానికి ప్రయత్నిస్తున్నాడు... వచ్చేపోయే బంధువులను ఆదరిస్తూ దుఃఖాన్ని తట్టుకుంటూనే పనుల్లో పడిపోయింది జీవన్ భార్య లక్ష్మి...


"మీ అమ్మ చాలా అదృష్టవంతురాలు... ఎక్కువ కాలం తీసుకోకుండా పోయారు... ఈ భూమి మీద ఎవ్వరు శాశ్వతం కనుక... ఆమెకు పెద్ద వయస్సు వచ్చేసింది కదా..."


"ఇంత చిన్నపిల్లాడిలా పరితపిస్తున్నావు... కాస్తా తట్టుకోవాలి మరి... బుద్ధుడు అన్నట్లు మరణం లేని ఇల్లు ఉందా.. ఈ భూమిపై..? కాస్తా నిభాయించుకో... స్నేహితులు అలా అనటానికి కారణం జీవన్ వయస్సు ఇప్పుడు నలభైఐదు... అరవై రెండు నిండినా అమ్మ అమ్మే... మరణం మరణమే... మరణమంటే కనుమరుగైన వ్యక్తి మళ్ళీ రేపోమాపో ఊరి నుంచి తిరిగిరావడం కాదుగా... ఆప్యాయతా అనురాగాలతో గుండెలో పొదవుకొనే బంధాన్ని శాశ్వతంగా కోల్పోవడమేగా..."

"అసలు చచ్చిపోవటం అంటే ఏమిటి..? ఎందుకు చచ్చిపోవాలి..? దేవుడికేమి పనిలేనట్లు... అమ్మనే తీసుకెళ్ళాలా..? అసలు ఎక్కడికి తీసుకెళ్ళుంటాడు..? శరీరాన్ని ఇక్కడ వదిలేసి... జీవాన్ని లాక్కెళ్ళి...దుఃఖాన్ని మాకు మిగిల్చి... చైతన్యాన్ని ఊడ్చుకుపోయి... ఇంత నిర్ధయుడా దేవుడు..?" తల్లి మరణంతో జీవన్ ఆలోచనా ధోరణే మారిపోయింది... అది వైరాగ్యమో మరేమో... తెలియని అంతులేని ఆలోచనలో చిక్కుకుపోయాడు.

"ఒరే జీవన్... అలా పిట్ట తిండి తింటే ఎలారా నాన్న..? నీకున్న ఆశలు... ఆశయాలు తీర్చుకోవాలంటే మంచి శరీరక ఆరోగ్యం కావాలి... మనస్సుకు ఎంత ఉల్లాసం... ఉత్సాహం ఉన్నా... శారీరక ఆరోగ్యం లేకపోతే ఏమిచేయలేము కన్నా... బాబా ఏమి చెప్పారో తెలుసా నాన్న... శరీరం లేని ఆత్మ నిష్ప్రయోజనం. ఏ ఉన్నత కార్యక్రమాలు చేయాలన్నా..? ఏ శుభక్రతువులు నిర్వహించాలన్నా... శరీరం లేకుండా ఆత్మ నిర్వహించలేదు కదా... ఒక ప్రయాణానికి దౌడు తీసే ఆరోగ్యవంతమైన గుర్రం ఎంత అవసరమో... జీవన యానానికి ఆరోగ్యవంతమైన శరీరం అంతే అవసరం" అనేది.

"అమ్మ ఆత్మ ఎక్కడ తిరుగాడుతుందో.. ఎన్ని అనుకుని ఏమి ప్రయోజనం ఆమెకు తెలియకుండానే ఆమె గూడు పాడయింది. ఫలితం అమ్మ మాకు దూరమైంది." (మిగతా 27వ పేజీలో)



(19వ పేజీ తరువాయి)

కళ్ళు వర్షించడం లేదు కానీ... జీవన్ హృదయం తల్లికై ఘోషిస్తున్నది.

"అమ్మ కోరిక ప్రకారం ఇసుకతో, సిమెంట్‌తో కట్టిన ఇల్లు స్థిరంగా అలాగే ఉంది... తలుపు చెక్కలు, చెక్క బల్లలు కిటికీ చువ్వలు, ఇనుప బీరువాలు, స్టీలు సామాన్లు, అన్నీ ఎక్కడివక్కడే అలాగే ఉన్నాయి... అమ్మ బట్టలు, అమ్మ చెప్పులు, కళ్ళద్దాలు, పూజ సామాన్లు, అమ్మ పూజచేసే దేవుని మందిరం అన్నీ ఉన్నాయి... అమ్మే లేదు. భగవంతుడు వాటికిచ్చిన పాటి శాశ్వతత్వం అమ్మకివ్వలేదేంటి...? అమ్మకేంటి... అసలు ఎవ్వరికి ఇచ్చాడని... ఇంత అందమైన ప్రపంచంలో పుట్టుకనిచ్చిన దైవమే జీవితాన్ని ఒకింత అనుభవించకుండానే అర్థాంతరంగా ముగించేస్తుండాడెందుకో...?"

జీవన్ ఇదివరకు ఉదయాన్నే కాసేపు వ్యాయామం చేసేవాడు... ఓ అరగంటపాటు నడిచేవాడు... ఇప్పుడు లేవడం లేవడం నేరుగా స్మశానానికి వెళ్తున్నాడు. ఆఫీస్ నుంచి రాగానే స్మశానానికే వెళ్తున్నాడు. సెలవుల్లోనూ అంతే... స్మశానమంతా కలియతిరుగుతూ, తనకెంత మాత్రం సంబంధం లేని వాళ్ళని ఓదారుస్తూ, శవాల వెంట వచ్చే మనుషులకు మంచినీరు అందిస్తూ వాళ్ళందరినీ పరిశీలిస్తూ ఉంటాడు... ఎంతెంత గొప్పగా బ్రతికి ఎక్కడెక్కడ తిరుగుతారో తెలియదు కానీ చివరకు ఇక్కడికి చేరుకోక తప్పదు. తాను అరవై రెండేళ్ళ మనిషి తన తల్లి చనిపోతేనే ఇంత కదిలిపోతున్నాడు... మరి చిన్నచిన్న పిల్లలే ప్రమాదాలవల్లో రోగాల బారినపడి మరణిస్తున్నారే... ఆ తల్లిదండ్రులు ఎలా తట్టుకుంటున్నారో అనుకుంటు బాధపడుతుంటాడు. ఎవ్వరెంత చెప్పినా అతను రోజు స్మశానానికి వెళ్ళడం మానడం లేదు. అక్కడికి చేరుకుంటున్న శవాల పాడె మోయటం, వారి బంధువులతో చనిపోయిన వారి వివరాలను ముచ్చటిస్తూ వారిని కాస్తా ఓదార్చడం పరిపాటి అయిపోయింది. అలా వారికి సాయపడుతూ ఉండటంలో కొంత స్వాంతన పొందుతున్నాడు. అయినా అతడిలో ఆలోచన ఝరి ఆగడంలేదు.

దేవుడే దిగివస్తే ఎన్నెన్నో అడగాలని ఉంది... ఏదేదో నిలదీయాలని ఉంది... ఓ కవి అన్నట్లు "విరిబాలలకు కాక బండరాతికి చిరాయువును ఇచ్చిన వాడిని ఏమి కోరేది... వాడినేమి అడిగేది...?" ఆలోచనల భారంతో జీవన్ నిదురకు దూరమయ్యాడు.

ఆ రాత్రి టి.వి. ముందు కూర్చున్నాడు జీవన్. "నా తండ్రి మరణం నన్నెంతో కుంగదీస్తున్నది గురూజీ... నాకు చచ్చిపోవాలనన్నంత బాధగా ఉంది..." జగ్గీవాసుదేవ్ గురుజీకి ఓ శిష్యుడు చెప్పుకున్నాడు... ఓ నవ్వు నవ్వారు గురువుగారు...

"వార్ధక్యం రాగానే తల్లిదండ్రులు భారమనుకునే ఈరోజుల్లో నీలా తండ్రికోసం పరితపించే వాళ్ళను చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది... సరే నీవు కోరుకున్నట్లు కాసేపు నీ తండ్రి మరణించలేదనుకుందాం... ఓ పదేళ్ళు హాయిగా గడిచింది... మీరందరూ హాయిగానే ఉన్నారు... కొంతకాలమైంది... నీ తండ్రికి చూపు పోయింది... తర్వాత వినికిడి శక్తిపోయింది... ఎముకల్లో క్షీణదశ వచ్చింది... ఇక అంతా మంచంమీదనే జరుగుతున్నాయి... స్వయంగా నీ తండ్రే హే ప్రభు నాకు త్వరగా మరణాన్ని ఇయవయ్యా... అని వేడుకుంటున్నాడు... నీ భార్యకు, నీ పిల్లలకు నీ తండ్రికి సేవచేసి చేసి విసుగు ప్రారంభమైంది... నీకు అన్ని రకాల సెలవులు అయిపోయి తండ్రికోసం కేటాయించడానికి సమయం సరిపోవడంలేదు... నీ పిల్లలకు నీ తండ్రి రోగం అంటకుండా నీ భార్య వారిని దూరం పెట్టింది... అతని ఉనికి నీకు నీ భార్య పిల్లలకు ఆఖరుకు తనకు తానే ప్రశ్నార్థకమైపోయింది... ఇప్పుడు మరణం మంచిదా..? అలా నిక్రుష్టంగా జీవించడం మంచిదా..? అలాంటి స్థితి రాకుండానే నీ తండ్రి చనిపోయినందుకు సంతోషించు... నీతోనూ నీ భార్యతోనూ ఎలాంటి సేవలు చేయించుకోకుండా చనిపోయాడు... అతడూ మీరూ కూడా అదృష్టవంతులే... అవునా..? కాదా..?

"అయినా నీ తండ్రిది కేవలం భౌతిక మరణం అతడి జ్ఞాపకాలు నీలో నిత్యం నిలిచే ఉంటాయి... నీకు నిజంగా నీ తండ్రి అంటే ప్రేమే ఉంటే ఆయన పద్ధతులు... ఆశలు, ఆశయాలు, కోరికలు అన్నీ నీకు తెలుసుకాబట్టి వాటిని తీరుస్తూ నీ తండ్రిని చిరంజీవిని చేయి..." కదిలి పోయాడు జీవన్... మోకాళ్ళలో తల పెట్టుకొని వెక్కివెక్కి ఏడ్చాడు... భార్య లక్ష్మీ వచ్చి అతన్ని ఓదార్చినా ఆ వెక్కిళ్ళు ఆగలేదు. ఆ మరునాటినుంచి జీవన్ చాలా మౌనంగా మారిపోయాడు.



ఎప్పుడైనా త్వరగా ఇల్లు చేరినా మౌనం వీడలేదు... అలా మౌనంగా ఉంటూనే ఎన్నో పుస్తకాలు చదివాడు... ఆరోజు టిఎస్ ఇలియట్స్ రాసిన "ది వేస్ట్ ల్యాండ్" ముందు పెట్టుకొన్నాడు... "మరణమన్నది దుఃఖపడాల్సిన ఘట్టం కాదు. మరణమన్నది ఓ శుభ పరిణామం... ఒక పుట్టుక నుంచి మరో పుట్టుకకు చేసే ప్రయాణం..." మరణానికి కొత్త భాష్యాన్ని చదివాడు... ఎన్నో భాషల సాహిత్యాలనుంచి సేకరించిన ఉన్నత విషయాల సారాన్ని ఆ పద్యంలో గుదిగుచ్చాడు కవి... చివరకు "ఓం శాంతి.. శాంతి... శాంతిః" అంటూ భారతీయ పురాణేతిహాసాల నుండి గ్రహించిన వేదవాక్కులతో ముగించాడు... పునర్జన్మ అనేది ఉంటుందా...? మరణించిన ప్రతి జీవి మళ్ళీ పుడుతుందా...? జీవన్‌లో తన తల్లి మరణం తాలూకు వియోగం దుఃఖాన్నికాక అతనిలో మరణం గురించి, పునర్జన్మల గురించి, కర్మల గురించి రకరకాల ఆలోచనలు కలుగజేస్తున్నాయి.

ఆరోజు జీవన్ భార్య పెరడంతా తవ్వించి మొక్కలు పెట్టిస్తున్నది... వసుమతి బ్రతుకున్న రోజుల్లో ఆ పెరడంతా అందమైన పూదోటగా ఉండేది... మొక్కలు నాటమన్నా... వాటిమధ్య గడపడమన్నా... వసుమతికి ఎంతో ఇష్టం... జీవన్ నర్సరీకి వెళ్ళి రకరకాల మొక్కలు తెచ్చాడు... పెరడంతా మొక్కలు నాటి కుదుళ్ళలో నీళ్ళు పోయసాగాడు... చల్లని గాలికి ఆ మొక్కలు కదలాడుతుంటే తల్లి స్పర్శను అనుభూతించాడు...

జీవన్ దినచర్య మారిపోయింది... జీవన్ ఎక్కడుంటాడు... అని ఎవరైనా అడిగితే ఇల్లుకాక అతనుండేది స్మశానమే అని అందరికీ అర్థమైపోయింది... బ్రతుకంతా ఎంతెంత గొప్పగా బ్రతికి ఎక్కడెక్కడ తిరుగుతారో... తెలియదు కానీ చివరకు స్మశానానికి చేరుకోక తప్పదు... ఎన్నెన్ని రకాల చావులు... ఎన్నెన్ని శవాలు ఒక కట్టె పూర్తిగా కాలకముందే మరో శవం... స్థలం చాలక ఆ పక్కనే మరో శవ దహనం... ఒక శవాన్ని పాతాక ఆ పక్కనే మరో శవానికి సమాధి... ఆత్మీయుల రోదనల మధ్య ప్రాణంవీడిన పార్థివ శరీరాల చివరి మజిలీ అదే...

ఒక పక్కన దహనాలు మరోపక్క ఖననాలు... ఖననాల మీద పోలిస్తే దహనాలు కాస్తా మేలు... కాస్తంత చోటులో ఒకటి తర్వాత ఒకటి బూడిదగా కాలిపోతాయి... కానీ ఖననాల వల్ల స్థలం సరిపోక అక్కడ ఎన్నో గొడవలు జరగడం ప్రత్యక్షంగా చూశాడు. జీవన్ ఆలోచనా ధోరణి మరోవైపు మళ్ళింది.

జీవన్ ఇప్పుడు ఇంటి దగ్గరకంటే స్మశానం దగ్గరే ఎక్కువ గడుపుతున్నాడు. ఎవరి దుఃఖంలో వారు తల మునకలు అవుతుంటే చావు చేస్తున్న వారి కాళ్ళకు అడ్డంపడి వాళ్ళని అడుగుతుంటాడు... "దహనం చేస్తున్నారా...? ఖననం చేస్తున్నారా..?" అని.

పిచ్చివాడిని చూసినట్లు చూసి వారు అతన్ని అక్కడ్నుంచి తొలగిపొమ్మని అంటుంటారు.

"ఆ శవాన్ని దహనం చేయండి... ఎందుకయ్యా భూమిలో ఎముకలు నాటుతారు... దయచేసి కాల్చేయండి... దహనం చేయండి" అని చెబుతుంటాడు.

"నీకేమైనా పిచ్చా...? మాదేమతమనుకున్నావు...?" అంటారు వాళ్ళు.

"మీది ఏ కులమైనా... ఏ మతమైనా... మీరంతా ఈ భూమ్మీద శాశ్వతం కాదుగా...? మనమంతా ఎప్పుడోకప్పుడు ఇక్కడికి చేరుకోవాలి... అందరూ శవాలను ఇక్కడ పాతుకుంటూ పోతే... మనముందు తరాలకు చోటేది...? వద్దు నా మాట వినండి... ఈ ఖననాలింక మానండి... సమాధులు వద్దు.. ఘోరీలు వద్దు" అంటాడు. అతన్ని తోసేసి వాళ్ళు వాళ్ళపని కానిస్తుంటారు. అయినా అతను చెప్పడం మానడు...

"చూడండి బాబు కాస్త నామాట వినండి... పుట్టిన ప్రతీ జీవి చివరకు శవమై ఇక్కడకు చేరక తప్పదు... పుట్టుక ఎంత అనివార్యమో మరణం కూడా అంతే అనివార్యం... ఎవరిదేకులమైనా ఎవరిదేమతమైనా ఎంత గొప్పగా బ్రతికినా అందరూ చేరే స్థలమిదే... ఎవరికి వారు మరణించిన వారిని ఖననం చేస్తూపోతే చివరకు కాలుపెట్టే స్థలం కూడా మిగలదు. 'ప్రాణికి' శాశ్వతత్వం లేదు... 'భౌతిక కాయానికీ' శాశ్వతత్వం లేదు... ఇక సమాధులకోసం ఎందుకింత తాపత్రయం... ఆ కట్టె కట్టెగానే మట్టవుతుందో...? బూడిదయ్యాక మట్టవుతుందో..? ఎందుకు మీకు ఈ తాపత్రయం... ఘోరీలలో... సమాధులలో... బొందలలో... ఎముకల గూడులు చేరే అవసరముందా..?

"వద్దు భ్రమలొద్దు... గంధపు చెక్కలతో కాల్చినా... తుమ్మచెక్కలతో కాల్చినా... కరెంట్ యంత్రంతో కాల్చినా... ఆ కాయం బూడిద కావాల్సిందే... ఇక ఖననాల కాలుష్యం వద్దు వద్దు... ఎముకలు నాటొద్దు... ఆ స్థానే మొక్కలు నాటండి... మన శిశువులకు ఉయ్యాలలై... మన శవాలకు పాడెలు మోసే మొక్కలు నాటండి..." జీవన్ చెబుతూనే ఉన్నాడు... ★

**రచయిత్రి చిరునామా:**
**ఎస్.ఉమాదేవి,**
ఆర్.ఆర్.సి.రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.101, హెచ్.ఐ.జి- 396,
మెగ్నా సెంటర్, కె.పి.హెచ్.బి కాలనీ,
కూకట్‌పల్లి, హైదరాబాద్- 72.